కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 25 ఆగష్టు 2024
తెలంగాణరాష్ట్రప్రభుత్వగుర్తింపుపొందిన మీడియాసంస్థ

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




5

### ఎస్‌బిఐటిలో ఘనంగా

# గ్రాడ్యుయేషన్ డే







**వనం నాగయ్య, కెరటం న్యూస్**

స్థానిక ఎస్బిఐటి అటానమస్ కళాశాలలో ఈ రోజు 2020-24 బీటెక్ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎన్టియు ప్రొఫెసర్ బివి రామ నరేష్ మాట్లాడుతూ కళాశాల అందించిన విద్యాపరమైన మరియు నైపుణ్యాభివృద్ధి పరమైన శిక్షణను ఉపయోగించుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రఖ్యాత సంస్థలతో మిగతా 2లో..

## చట్ట ప్రకారమే కూల్చివేతలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2




## సిసీ రహదారి నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన

4



## మున్నూరు కాపులు మరింత ఐక్యతగా ఉండాలి

- **ఎంపీ వద్దిరాజు, విప్ ఆది మున్నూరుకాపులకు పిలుపు**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

మున్నూరుకాపులందరం రాజకీయాలకు అతీతంగా మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వమనమంతా సంఘటితంగా ఉండడం ద్వారానే న్యాయమైన హక్కుల్ని, డిమాండ్స్‌ను సాధించుకోగల్గుతామన్నారు. మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ శనివారం నగరంలోని రాజరాజేశ్వరీ గార్డెన్స్ హాలులో అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మిగతా 2లో..

## ఎస్‌బిఐటిలో ఘనంగా

# గ్రాడ్యుయేషన్ డే



(మొదటిపేజీ తరువాయి..)

విద్యార్థులలో నైపుణ్యతను పెంపొందించి అత్యధిక ప్లేస్ మెంట్స్ అందిస్తున్న ఎస్బిఐటి కళాశాలను ఈ సందర్భంగా అభినందిస్తూ గత 21 సంవత్సరాలుగా ఖమ్మం మరియు పరిసర ప్రాంత విద్యార్థులకు ఉత్తమ సాంకేతిక విద్యను అందిస్తూ, ఈ సంవత్సరం న్యాక్ ఏ ప్లస్ మరియు ఎటానమస్ హెూదాను సాధించటం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశను ముగించుకుని ఉద్యోగ దశలోకి అడుగుపెడుతున్న విద్యార్థులను , దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు.కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి మాట్లాడుతూ, సమకాలీన అంశాలకు సంబంధించిన వివిధ కోర్సులలో ట్రైనింగ్ పొందుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థుల చేత గ్రాడ్యుయేషన్ ప్రమాణాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అమిత్ బిందాజ్, డైరెక్టర్స్ జి ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఏ వి వి శివప్రసాద్, డాక్టర్ నూనెశ్రీనివాసరావు, హెచ్ ఓ డి లు డాక్టర్ టి. చరణ్ సింగ్, జి సురేష్ అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు మరింత ఐక్యతగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్, అపెక్స్ కౌన్సిల్ ఛైర్మన్ ఆది శ్రీనివాస్, కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావులు మాట్లాడారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, చాలా కాలంగా మనం కోరుతున్న మున్నూరుకాపు కార్పోరేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసి బడ్జెట్లో 50కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. అవసరమయితే మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మనకు మంత్రివర్గంలో చోటు లేకపోవడం విచారకరమన్నారు. త్వరలో జరుగుతుందనుకుంటున్న మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపు బిడ్డకు తప్పకుండా అవకాశం వస్తుందని భావిస్తున్నానన్నారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపెక్స్ కౌన్సిల్ గౌరవ ఛైర్మన్ గా కొనసాగేందుకు అంగీకరించడం పట్ల సమావేశం హర్షం ప్రకటించింది.కార్పోరేషన్ ఏర్పాటు చేసి 50కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అపెక్స్ కౌన్సిల్ కృతజ్ఞతలు తెలిపింది. మంత్రి వర్గములో మున్నూరు కాపులకు స్థానం కలిపించాలని కోరింది, బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్





విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయాల్సిందిగా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. సంఘం క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా సుంకరి బాలకిషన్, సంఘానికి చెందిన వివిధ కుల సంఘాలను సమన్వయము చేసే బాధ్యత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి అప్పగిస్తూ సబ్ కమిటీ కన్వీనర్ బాధ్యతలు అప్పగిస్తూ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం చేయడం జరిగింది. సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గాలు, అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు, మండల అధ్యక్షులు, కోఆర్డినేటర్ లతో విస్తృత స్థాయి సమావేశాన్ని అపెక్స్ కౌన్సిల్ త్వరలో ఏర్పాటు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. ఈ సమావేశంలో కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు సీ.విఠల్, రౌతు కనకయ్య, మీసాల చంద్రయ్య, సుంకరి బాలకిషన్ రావు సభ్యులు శ్రీరామ్ చక్రవర్తి, సత్తుమల్లేషం మణికొండ వెంకటేశ్వర్లు, మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘు, మామిండ్ల అంజయ్య, అనిల్ లవంగాల, వెంగల రమేష్, విష్ణు జగతి, ఆవుల రామారావు, కొత్త లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారమే కూల్చివేతలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ నగరంలో కూల్చివేతలకు సంబంధించి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాల కూల్చి వేతలపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు.. హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ (సరస్సులు, రాళ్లు) కు నెలవు అన్నారు. వీటిని కాపాడు కోవాలంటూ పర్యావరణ వేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారని గుర్తు చేశారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగు తున్నాయని చెప్పారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని ఆయన వివరించారు. హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బఫర్ జోన్ లో కాదు, నేరుగా చెరువు లోనే నిర్మాణాలు చేపట్టారని, వాటిని కూల్చేస్తున్నారని భట్టి విక్రమార్క స్పష్టత ఇచ్చారు. శాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసు కుంటున్నామన్నారు. రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అన్నారు భట్టి విక్రమార్క.

## జిల్లా పిఆర్టియు ఆధ్వర్యంలో అంబటికీ ఘన సన్మానం



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , చింతకాని మాజీ అధ్యక్షులు రమణారావు, రహీముద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణారావు, సురేష్ కుమార్, వెంకన్న ,నోబెల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ







**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** శనివారం మధ్యాహ్నం బొనకల్ మండలం కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క గారి చేతులమీదుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు అనంతరం నందిని విక్రమార్క గారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పేదలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రుల్లో మరియు పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం జరిగిందన్నారు ఈరోజు దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఢిల్లీ హౌజ్ రెవెన్యూ కోర్టుకి హాజరైన విద్యార్థి సంఘం మాజీ నేతలు

- **2013లో తీహార్ జైలు లో 72 రోజులు జైలు జీవితం గడిపిన జర్నలిస్టు**






**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్:** 12 సంవత్సరాల తర్వాత ఢిల్లీ హౌజ్ రెవెన్యూ జిల్లా కోర్టు కేరళ,పశ్చిమ బెంగాల్,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణకు చెందిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ప్రస్తుత ఎంపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్‌తో సహా 10 మంది సుదీర్ఘ కాలం తర్వాత మెజిస్ట్రేట్ ఎదుట హాజరైయ్యారు. 2013 జూన్ 13న అప్పటి కేరళ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ నేతృత్వంలో జరిగిన సోలార్ పవర్ స్కాంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసి అక్రమ కేసు నమోదు చేసి 72 రోజులు ఢిల్లీ తీహార్ జైలుకు తరలించారు. తీహార్ జైల్లో తెలంగాణకు చెందిన పగడాల లక్ష్మయ్య, ప్రస్తుత రైతూ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, ఖమ్మం జిల్లా కు చెందిన అప్పటి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రస్తుత ఓ న్యూస్ ఛానల్ బ్యూరో మందుల ఉపేందర్ కేసు వాయిదా నిమ్మితం ఢిల్లీ హౌజ్ రెవెన్యూ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరైయ్యారు. దేశ ద్రోహులుగా, అవినీతి, అక్రమాలు, చేసిన ముద్దాయిలు లాగా విద్యార్థి సంఘం నాయకులను ట్రీట్ చెయ్యడం జైలు, కోర్టు కు తరలించడం పై పలువురు అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. మొక్కోవనే దీక్ష తో ఉద్యమ స్ఫూర్తి నీ కనబరుస్తున్న ఉద్యమ నాయకులు ఉపేందర్, శోభన్ పలువురు అభినందిస్తున్నరు.

## సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** నగరంలోని సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు, హాస్టల్లో వద్ద పారిశుద్ధ్య లోపం వారికి శాపంగా మారిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని వెంటనే పారిశుద్ధ పనులు చేపట్టాలని కోరుతూ ఖమ్మం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు అక్కడికి భారీగా చేరుకున్న పోలీసులు విద్యార్థులను అడ్డుకున్నారు గేటు ముందు బైఠాయించిన విద్యార్థులు ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశలో ఈ ఆందోళన ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ నగరంలోని పలు హాస్టల్లో వద్ద పారిశుధ్యం లోపించి, విద్యార్థులు విష జ్వరాలు బారిన పడుతున్నారని రామకృష్ణ పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగులమేరా మధు జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ వంశీ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి బూర మనోజ్ జిల్లా నాయకులు రాకేష్ ప్రతాప్ పవన్ మౌనిక వేద కీర్తి వేదన శ్రీలత స్వాతి రజిని రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై హైడ్రా చర్యలు అభినందనీయం...



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రభుత్వ స్థలాల ఆక్రమణ అక్రమ కట్టడాలపై కూల్చివేతలు చర్యలు తీసుకోవడం అభినందనీయమని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అన్నారు హైడ్రా ను గ్రేటర్ హైదరాబాద్ లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలకు మండల జిల్లా కేంద్రాలకు విస్తరింప చేయాలని లింగాల రవికుమార్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ లేదా ప్రత్యేక అధికారిని నియమించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ కట్టడాలను నిర్మించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కట్టడాలను కూల్చి వేసి ప్రభుత్వం స్వాధీనపరచుకొని ప్రభుత్వ ప్రజా అవసరాలకు వినియోగించే విధంగా నిర్ణయం తీసుకోవాలని లింగాల రవికుమార్ కోరారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు లింగాల రవికుమార్ తెలిపారు.

## నాగేంద్ర, అశ్రితకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాబోయే వధూవరులు నాగేంద్ర-అశ్రితలను ఆశీర్వదించారు. ప్రముఖ జర్నలిస్ట్ చందు జనార్ధన్-రాకుమారి(లత)ల కుమారుడు నాగేంద్ర హైదరాబాద్ నగరానికి చెందిన సుదుల ఆనంద్ (స్వర్గీయ)-పావని(ప్రతిభ)ల కుమార్తె ఆశ్రితల నిశ్చితార్థం హైదరాబాద్ పార్క్ హయత్ హెూటల్ కన్వెన్షన్ హాలులో శనివారం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యానికి ఎంపీ రవిచంద్ర తన ఆప్త మిత్రులు సీ.విఠల్,ఊసా రఘులతో కలిసి హాజరై కాబోయే వధూవరులు నాగేంద్ర -అశ్రితలకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఇది ప్రజా భరోసా ప్రభుత్వం..

- చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజా సమస్యలన్నింటిని కాంగ్రెసు సర్కార్ పరిష్కరిస్తుందని ఖమ్మం నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న మన్నారు. తుమ్మల పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని, అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని నీరజ వివరించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్



పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ 46, 48 డివిజన్లు వారికి రామాలయం గుడి దగ్గర సారధి నగరలో 35, 36 డివిజన్లు ఉమెన్స్ కాలేజ్ ఆడిటోరియంలో 30, 32, 33 గాంధీనగర్ లోని గాంధీ బొమ్మ సెంటర్లో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మొత్తం 33 మందికి చెక్కులు పంపిణీ జరిగిందన్నారు. ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్యక్రమంలో 3 టౌన్ ఏరియా కోఆర్డినటర్స్ కమిటీ సభ్యులు నీలం కృష్ణ , కల్వకుంట్ల గోపాల్, ఎస్.టీ



సెల్ నగర అధ్యక్షులు డి.శంకర్ నాయక్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కోసూరి రమేష్ గౌడ్, నున్న మాధవరావు, సింగం అంజయ్య , సాదె శంకర్, బొమ్మ ఉదయ్, అర్వపల్లి శివ, దనాల రమణ, బొజెండ్ల సత్యనారాయణ, నల్లపు శ్రీను, బాదె రవి, నున్న సత్యనారాయణ, దివ్య, శ్రీశైలం, టి.రవి, ఎ.సాయి కిరణ్, ఎస్ కె జాకీర్, కె. భద్రయ్య, శ్రీనివాస్, కదలి పరబ్రహ్మం, గుడెపు నాగరాజు, పిల్లుట్ల వెంకన్న, జి.వెంకటేశ్వర్లు, జి.ఉదయ్, తుపాకుల మధు, రామకృష్ణ,మోహన చారి , రేసు ప్రసన్న, సాయి, కుమ్మరి కుంట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సిసీ రహదారి నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** నియోజక వర్గంలో వంద శాతం సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం నగరం 2వ డివిజన్‌లోని పాండురంగాపురంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్లు ప్రగతి సూచికలని, నియోజకవర్గ పరిధిలో అవసరమున్న ప్రతిచోట రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, నిర్దారిత సమయంలోగా పనులు పూర్తయ్యేలా



అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. నగరం అందంగా, పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవరించాలన్నారు. కొత్తగా ఇండ్లు నిర్మించుకుంటున్న కాలనీలకు రోడ్లు మార్గాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల సమయం కావున పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, నీటి నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వత్సవాయి హైస్కూల్‌లో మీకు తెలుసా కార్యక్రమం



**వత్సవాయి, కెరటం న్యూస్ ప్రతినిధి:** కెవీఎఎస్, పీయూ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో వత్సవాయి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు మీకు తెలుసా కార్యక్రమం ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన. వత్సవాయి ప్రతి ఒక్కరు ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం నందు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ



సమస్త ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కేవీఎంఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకు తెలుసా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఆర్. అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం గురించి ప్రాజెక్టు మేనేజర్ గారు మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాప్తి చెందదు హెచ్ఐవీ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వివిధ అంశాల గురించి ఆయన తెలియజేశారు అలాగే హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు చూడకుండా సమాజంలో కలిసిమెలిసి జీవించే విధంగా సహకరించాలని ఆయన కోరారు మరియు సుఖ వ్యాధులు యొక్క వివరాలను తెలియజేశారు 2017 ఎయిడ్స్ యాక్టివ్ గురించి కూడా వివరించారు అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ షిబా గారు మరియు ప్రాజెక్టు మేనేజరు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన ఖమ్మం ఎంపీ

- జిల్లా పర్యటనకు రావాల్సిందిగా కోరిన రఘురాం రెడ్డి, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన తండ్రి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా.. ఆధ్యాత్మికం, పర్యాటకంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఇటు ఖమ్మం ఖిల్లా, దక్షిణ ఆసియాలోనే పెద్దదైన బౌద్ధ స్థూపం, కూసుమంచి లో కాకతీయులు నిర్మించిన శైవాలయం.. అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానంతో పాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సింగరేణి, పలు కేంద్రీయ పరిశ్రమలు, ప్రాజెక్టులు, అటవీ సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. తమరు రాష్ట్ర గవర్నర్ గా.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తే.. మరింత ప్రాచుర్యం లభిస్తుందని, వీలైనంత త్వరగా రావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్పందిస్తూ.. తప్పకుండా వీలైనంత త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తానని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి మాటిచ్చారు. ఎంపీ స్పందిస్తూ.. గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మన వాయిస్ గ్లోబల్ మీడియా స్టూడియోను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మన వాయిస్ గ్లోబల్ మీడియా స్టూడియోను ప్రారంభించారు. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ప్రముఖ వ్యాపారవేత్త యాళ్ల వరప్రసాద్ మన వాయిస్ న్యూస్ ఛానెల్ నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు సీ.విఠల్, మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘులతో కలిసి ఛానెల్ కార్యాలయాన్ని సందర్శించి స్టూడియోను ప్రారంభించారు. ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ... ఈ ఛానెల్ దినదినాభివృద్ధి చెందాలని,అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాలని అభిలషించారు.ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, యువతకు, రాజకీయ, వ్యాపార వాణిజ్య వర్గాల వారికి ఈ ఛానెల్ దిక్సూచిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఛానెల్ నిర్వాహకులు వరప్రసాద్,రంగయ్య, కనకదుర్గ, హజారత్ ప్రసాద్, అశోక్ తదితరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పెనుబల్లిలో రైతులు ధర్నా



**పెనుబల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** పెనుబల్లి మండలంలోని పెనుబల్లి రైతు వేదిక వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించడం జరిగింది రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 70 శాతం రైతులకు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజుకి వినతి పత్రం అందజేశారు. ఈకార్య క్రమంలో రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చలమాల నరసింహారావు పోట్రు రాజారావు నల్లమల అరుణ ప్రతాప్ తాంద్ర రాజేశ్వరరావు నాగులు మంద వెంకటేశ్వరరావు పాలగాని వెంకటేశ్వరరావు లింగన బోయిన రాఘవులు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క సిఫారసు తొ మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మదిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన శీలం తిరుపతమ్మకు సీఎం సహాయ నిధి కింద 16 వేల రూపాయల చెక్కు రాగా చెక్కును మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమానూరు వంశీ కృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మండల బీసీల అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, మాజీ సర్పంచ్ లు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, కరివేద రాంబాబు, సాలిక సురేష్, ఆదిమూలపు శ్రీనివాస్, కొంగర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్ :**400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసు కునేందుకు, గత రెండు దశాబ్దాలుగా జర్నలి స్టులు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ.. ఇళ్లస్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేనివారు తక్షణమే తప్పుకోవాలని, కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించే ది లేదని హెచ్చరించారు. హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరి కొంతమంది సభ్యులను కమిటీలోకి చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపం తో సమావేశాల నిర్వహణకు కాలయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి



ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగ్ కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసన :**

ఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్ కు గులాబీ పువ్వులు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ తమ



వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం సైదులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీవీస్ చక్రవర్తి, కెరటం మీడియా ఇంచార్జీ వనె నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మహిళా జర్నలిస్ట్ లు ఈశ్వరి, శ్రీదేవి, జర్నలిస్ట్ నేతలు పానకాలరావు, వెంకటకృష్ణ, తిరుపతిరావు, గోవింద్, నరేంద్ర, బండి కుమార్, పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను, అక్షర విక్షణం రమేష్, హుస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఖాసిం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లాప్టాప్‌లను బహుకరించిన మల్లు నందిని విక్రమార్క

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్ట ణంలో ప్రభుత్వ బిసి బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో చదువులలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు మధిర నియోజకవర్గ శాసనస భ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క లాప్టాప్ లను బహుమతిగా అందజేశారు. నీట్ పరీక్షల్లో మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు రెండవ కుమారుడు దారా పృధ్వి తేజను అభినందించి, లాప్టాప్‌ను బహుమతి గా అందచేసారు.పదవ తరగతిలో మధిర మండలం మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన వడ్డెరపు జయశ్రీ 10/10 జిపిఎ సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించారు. ఇంటర్ మొదటి





సంవత్సరంలో మధిరకి చెందిన పాగి శశాంక్ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి మధిర టాపర్గా నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్లో బైపిసి విభాగంలో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన కృష్ణాపురం రెసిడెన్షియల్ జూనియర్ కళాశా లకి చెందిన కె. మణికంఠ 984 మార్కులతో కళాశాల టాపర్గా నిలిచారు. ఇంటర్ సెకండ్ ఎంపిసిలో 982 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించిన మధిర బీసీ గురుకుల కళాశాల విద్యార్థి యం నాగలక్ష్మి కళాశాల టపర్గా నిలిచారు. జేఈఈ మెయిన్స్‌లో జాతీయస్థా యిలో ఓపెన్ క్యాటగిరిలో 99.75 పర్సం టేజీతో 4014 ర్యాంకు సాధించి రేగళ్ల కౌశిక్ హైదరాబాద్ ఐఐటీలో సీట్ సాధించి టౌన్ టాపర్గా నిలిచారు వీరికి లాప్టాప్‌లను బహూ కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివా సరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్త, జిల్లా కాంగ్రెస్ నాయకులు మధిర మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు,శీలం విద్యాలత, విద్యాసంస్థల అధినేత శీలం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులకు ల్యాప్టాప్ లను బహుకరించారు.